Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, సెప్టెంబరు 6, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అయోధ్యలో భూటాన్ ప్రధాని




అయోధ్య: భూటాన్ ప్రధానమంత్రి దషో త్సెరింగ్ టాబ్గే శుక్రవారం అయోధ్యలోని భవ్య మందిరంలో బాలరాముడిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 గంటలకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానంలో అయోధ్యకు చేరుకున్న త్సెరింగ్‌కు ఉత్తరప్రదేశ్ మంత్రి సూర్యప్రతాప్ షాహీ, ఎమ్మెల్యే వేద్ ప్రకాశ్ గుప్తా ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన లక్నో-గోరఖ్‌పూర్ మార్గంలో ప్రత్యేక కాన్వాయ్‌లో అయోధ్య ఆలయానికి చేరుకున్నాయి. అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. రామ్‌లల్లా ఆలయంతోపాటు అయోధ్యలోని హనుమాన్ గార్హీని త్సెరింగ్ దర్శించుకున్నారు.

# చైనాతో.. దోస్తీయా?

## భారత్, రష్యాపై ట్రంప్ రుసరుసలు

- డ్రాగన్ దుష్ట కౌగిలికి దాసోహం అయ్యాయంటూ భగ్గు
- కొత్త పొత్తులు ఎంతకాలమో చూద్దామంటూ సవాళ్లు
- ఎస్‌సీఓ ఫొటో షేర్‌చేస్తూ నిష్ఠూరాలు
- ట్రంప్‌నకు ధీటుగా బదులిస్తున్న రష్యా, చైనా
- విక్టరీ పరేడ్ వేదికగా చైనా బలప్రదర్శన
- ఉక్రెయిన్‌లోకి వచ్చే ఏ దేశమైనా మా శత్రువే: పుతిన్




న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులు.. ధీటుగా చైనా, రష్యా సవాళ్లతో ప్రపంచం ఉద్రిక్తంగా మారుతోంది. మధ్యేమార్గం అనేది మాయమై.. ప్రపంచం రెండు ముక్కలుగా చీలుతోంది. అమెరికా బెదిరింపులకు గురైనవారిని తాను కాపాడుతాను అన్నట్లుగా చైనా తన సైనిక బలాన్ని ప్రదర్శించటంతో రెండు ప్రపంచ మహాశక్తులు యుద్ధానికి ఎదురెదురుగా నిలబడినట్లయ్యింది. ఈ అసాధారణ పరిణామానికి ఈసారి భారత్ కేంద్ర బింధువుగా, బాధితురాలిగా మారుతు న్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చైనాలో నిర్వహించిన షాంఘై సహకార సమాఖ్య (ఎస్‌సీఓ) సమావేశంలో కనిపించిన ఒకే ఒక్క దృశ్యం ఇప్పుడు ప్రపంచ దృక్పథాన్ని మార్చివేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాను లొంగదీసుకునేందుకు భారత్‌ను వాడుకోవాలని



## ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం



## బిసి రిజర్వేషన్ల తరువాతే స్థానిక సమరం

### టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

హైదరాబాద్: 'సిఎం రేవంత్‌రెడ్డే మ ళ్ళీ ముఖ్యమంత్రి అవుతారు..' అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే ఎమ్మెల్యేలు కోరుకుంటేనే అని ఆయన చిన్న ట్విస్ట్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ పలు విషయాలు చెప్పారు. మా జోడి బాగుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే వచ్చే

(మిగతా 2వ పేజీలో)

# విద్యా రంగాన్ని సంస్కరిద్దాం

- ప్రైవేటుకు మించి ప్రభుత్వ స్కూళ్లు రాణించాలి
- ప్రక్షాళన కోసమే విద్యాశాఖను నేను తీసుకున్నా
- తెలంగాణకు ప్రత్యేక విద్యా విధానం కోసం కమిటీ వేశాం
- టీచర్లు బాగా పనిచేస్తే నేను మళ్లీ సీఎం అవుతా
- విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు
- గురుపూజోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: విద్యారంగాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని, దీని కోసం ప్రతి ఒక్కరూ కలిసి నడవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి సరికొత్త విద్యా విధానం రూపొందించేందుకే ప్రత్యేక అధ్యయన కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ రంగానికి మించిన నాణ్యతతో ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలని కోరారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు. గత పదేళ్లలో విద్యాశాఖ నిర్వీర్యమైందని, చారిత్రక ప్రాధాన్యత గల ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే దశకు చేరి ఒదన్నారు. విద్యా శాఖను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యా విధానంలో సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిం చాలన్న ఉద్దేశంతోనే దానిని తన వద్ద ఉంచుకున్నానని సీఎం తెలిపారు. దీనిపై కొంతమంది చేస్తున్న విమర్శలు అర్థం లేనివని కొట్టిపారేశారు. పదేళ్లుగా ఈ శాఖ అస్తవ్యస్తమైందని విమర్శించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్సిటీలను నీరుగార్చారని ఆరో పించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే టీచర్ల బదిలీలు, 55 రోజుల్లోనే 11 వేల మంది టీచర్ల నియామకాలు చేపట్టామని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని పల్లెలకు తీసుకెళ్లిన ఘనత టీచర్లదేనని సీఎం అన్నారు. 'ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి విద్యాభివృద్ధే కారణం. నాలోనూ

(మిగతా 2వ పేజీలో)

## ధన, భూదాహంతో ధరణిని తీసుకొచ్చారు

### ::: సిఎం రేవంత్



## బిఆర్ఎస్ పార్టీకి అధినేత కెసిఆరే సుప్రీం

### ::: మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీకి అధినేత కెసిఆరే సుప్రీం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని, సొంత నిర్ణయాలు ఉండబోవని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కెసిఆర్ నేర్పించారని చె ప్పారు. లండన్ పర్యటనలో భాగంగా బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ నే తలు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంతోపాటు, ప్రవాస బిఆర్ఎస్ నేతలతో హరీష్‌రావు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి ఆటుపోట్లు కొత్తేమి కాదని అన్నారు. కేసులకు భయపడని చరిత్ర గులాబీ శ్రేణులదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎప్పటికైనా సుప్రీం కేసీఆరేనని తెలిపారు. రాష్ట్రంలో పాలనను

(మిగతా 2వ పేజీలో)

# నిమజ్జనానికి వేళాయే!



- హైదరాబాద్‌లో 30వేల మంది సిబ్బందితో బందోబస్తు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- ఖైరతాబాద్ గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు.. ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్:మును పెన్నడూలేని విధంగా గ్రేటర్ హైదరాబాద్‌లో గణనాథుల నిమజ్జనానికి జీహెచ్ఎంసీ భారీ ఏర్పాట్లు చేసింది. పర్యావరణ హితంగా ఈ నిమజ్జన కార్యక్రమం జరిగేలా జీహెచ్ఎంసీ, పోలీస్, జలమండలి, హె చ్ఎండిఏ, విద్యుత్, పర్యావరణ శాఖలతో పాటు వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో సర్వం సిద్ధం చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం 9 ప్రధాన చెరువులు, 74 కృత్రిమ నిమజ్జన కొలనుల వద్ద 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లను జీహెచ్ఎంసి అందుబాటులోకి తెచ్చింది. హుస్సేన్ సాగర్ పరిసరాల్లోనే 40 క్రేన్ల ను ఏర్పాటు చేసింది. ఇందులో 11 భారీ క్రేన్లు ఉ న్నాయి. పెద్ద విగ్రహాల నిమజ్జనం వేగంగా, సురక్షితంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వినాయక నిమజ్జనంలో భాగంగా భక్తు లు విగ్రహాలను ఊరేగించేందుకు 303.3 కిలోమీటర్ల మార్గాన్ని గుర్తించింది. ఈ మార్గాల్లో 13 కంట్రోల్ రూమ్ లు, 160 గణేశ్ యాక్షన్ టీమ్‌లు నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తాయి. దాదాపు 40 గంటల పాటు జరిగే నిమజ్జనాన్ని ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షిస్తారు. ఖైరతాబాద్‌లోని విశ్వశాంతి మహాశక్తి గణపతి ని మజ్జనంపై ప్రభుత్వ విభాగాలు ప్రత్యేక దృష్టి సా రించాయి. నిమజ్జన ఘట్టంలో కీలకమైన ఈ ఏకదంతుడిని గంగమ్మ ఒడికి తరలించేందుకు కొన్నేళ్లుగా ప్రత్యేక ప్రణాళిక అమలుపరుస్తున్నారు. ఈ క్రమంలో నేడు(6న) కూడా మధ్యాహ్నం 1.30 గంటల వరకు మహా గణపతి నిమజ్జనం పూర్తి చే యాలని లక్ష్యంగా

(మిగతా 2వ పేజీలో)



## బాన్సువాడలో పోచారం ఓడిపోవడం ఖాయం

### నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ : భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ, గతంలో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలోనూ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దీనికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు పరిపాలన చేతకావడం లేదని, అన్ని కార్యక్రమాలను అమలు చేయలేమని సిఎం నేరుగా చెప్పాలని అన్నారు. ఎర్రవల్లిలోని కెసిఆర్ నివాసంలో

(మిగతా 2వ పేజీలో)

# అమెరికా ఒత్తిడిని పట్టించుకోం..

- రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తాం: తేల్చి చెప్పిన నిర్మలా సీతారామన్
- రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తామని స్పష్టం చేసిన కేంద్రం
- దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయన్న నిర్మల
- ధర, రవాణా సౌకర్యాలే మాకు ముఖ్యమని వెల్లడి
- ఓ ప్రైవేట్ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు



రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిళ్లకు భారత్ తలొగ్గే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం స్పష్టం చేశారు. కేవలం దేశ ప్రయోజనాలను, అవసరాలను దృష్టిలో ఉంచుకునే తమ నిర్ణయాలు ఉంటాయని ఆమె తేల్చిచెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తామని కుండబద్దలు కొట్టారు. ఒక ప్రైవేట్ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ, "విషయం రష్యా చమురు అయినా, మరేదైనా సరే మాకు ఏది అనుకూలంగా ఉంటే ఆ నిర్ణయమే తీసుకుంటాం. ముఖ్యంగా ధర, రవాణా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాం. విదేశీ మారక ద్రవ్యం భారీగా ముడిపడి ఉన్న చమురును ఎక్కడి నుంచి కొనాలనేది పూర్తిగా మా అవసరాలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మేము నిస్సందేహంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తాం" అని ఆమె వివరించారు. దేశ దిగుమతుల బిల్లులో అత్యధిక వాటా ముడి చమురుదేనని

(మిగతా 2వ పేజీలో)

# బిఆర్ఎస్ పార్టీకి అధినేత కెసిఆరే సుప్రీం



గాలికి వదిలి రేవంత్ రెడ్డి ప్రభు త్వం కమిషన్లు, ఎంక్వైరీలతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలన ను ప్రజలకు గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం అంటే రూ.లక్ష కోట్లు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారని మం డిపడ్డారు. మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి స ర్కార్ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. మూడు నాలుగు వందల కోట్లలో మేడిగడ్డ రిపేర్ అయిపోతుందని, కానీ కాం గ్రెస్ ప్రభుత్వ రిపేర్ చేయడం లేదని మండిపడ్డారు. కాళేశ్వ రం అంటే లక్ష లక్ష కోట్ల రూపాయలు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్‌లు, 21 పంపు హౌస్‌లు, 203 కిలోమీటర్ల టన్నెలు, 1500 కిలోమీటర్స్ గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్స్ గ్రావిటీ కెనాల్ 600 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ చేయడం అని పేర్కొన్నారు. కాళేశ్వరంలో 141 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉందని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నారని, రూ.7 వేల కోట్లతో టెండర్లు కూడా పిలిచారని అన్నారు. కాళేశ్వరం కూలిపోతే రేవంత్‌రెడ్డి మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.. దానికి ఆధారం కాళేశ్వరం.. మల్లన్న సాగరే కదా..? అని అడిగారు. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా.. ఒక ప్రాజెక్టు కట్టారా..? అని నిలదీశారు. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి వల్ల ఇంత పంట పండిందని తెలిపారు. రికార్డ్ స్థాయిలో పంట పండడంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభావం ఉందని, కేవలం మూడు బ్యారేజీల్లో.. ఒక్క బ్యారేజీలో మాత్రమే మూడు పిల్లర్లు కుంగాయని చెప్పారు. శాసనమండలిలో ఎంఎల్‌సి కోదండరాం.. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు గురించి ప్రశ్న అడిగితే.. అవి బాగానే ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి జవాబు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టి, ఆ పార్టీ హయాంలోనే కూలిన కడెం, ఎల్లంపల్లి, పెద్దవాగు ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి..? అని ప్రశ్నించారు. తెలంగాణలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని, ఏ శాఖలో చూసినా అవినీతి పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు అన్నారు.

### పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యం

రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బతినే విధంగా రాజకీయాలు చేయకూడదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేదని, కానీ, కెసిఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే వరకు తెచ్చామని చెప్పారు. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉందని వ్యాఖ్యానించారు. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని, జిఎస్‌డిపి గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదని పేర్కొన్నారు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కెసిఆర్ అందించారని, మేనిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారని తెలిపారు. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు అని వ్యాఖ్యానించారు. గ్రీన్ కవర్ పెంచడం ద్వారా ఓట్లు రావు అని, కానీ భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని అందించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. ఆరోగ్యంలో కూడా మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తూ దేశంలో మూడో స్థానంలో వచ్చామని తెలిపారు. ఇప్పటికీ బిఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే ఇప్పటివరకు నంబర్ వన్ అయ్యేవాళ్లం అని పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టం అని మండిపడ్డారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమర్శించారు. తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే..ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు అని, ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చని హరీష్‌రావు అన్నారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# బిసి రిజర్వేషన్ల తరువాతే స్థానిక సమరం

సార్వత్రిక ఎన్నికలకు వెళతామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆ యన ధీమాగా చెప్పారు. తనకు మంత్రి పదవి ఇస్తామంటే వద్దన్నాన ని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డి. నాగేందర్ సభ్యత్వం గురించి ప్ర శ్నించగా, నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలన్న ఆసక్తితో ఉన్నారని ఆయన చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిబిఐ విచారణ మినహా మరో మార్గం లేదని ఆయన తెలిపారు. సిబిఐలో కొన్ని లొసుగులు ఉన్నాయని, అయితే సిబిఐ కాకుండా, రాష్ట్ర విచారణ సంస్థతో విచారణ చేయిస్తే ప్రతిపక్షంపై కక్ష కట్టారని తమను బద్నాం చేస్తారని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు. సిబిఐ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఇంత కాలం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపించిన బిజెపి నాయకులు, కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండ్ సంజయ్ చొరవ తీసుకుని త్వరితగతిన విచారణ పూర్తయి నివేదిక వచ్చేలా చూడాలని ఆయన సూచించారు.

### కెసిఆర్ కుటుంబం డ్రామా

కాళేశ్వరం కమిషన్ నివేదికపై సిబిఐ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు కెసిఆర్ కుటుంబం నాటకం చేస్తున్నదన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజలను నమ్మించే అలవాటు మొదటి నుంచీ కెసిఆర్ కుటుంబానికి ఉందన్నారు. మాజీ మంత్రి టి. హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఎలా దోచుకున్నారో కవిత చెప్పి మంచి పని చేశారని అన్నారు. కవితను తమ పార్టీలో చేర్చుకోబోమని ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం సంకేతాలతోనే తాను చెబుతున్నానని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

### రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్ళాలన్న ఆలోచనతో ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల కోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా గవర్నర్‌ను కోరామని ఆయన చెప్పారు. సామాజిక న్యాయం తమ పార్టీ మూల సిద్ధాంతమని అన్నారు. నాకు కులమంటే అభిమానమే కానీ కుల పిచ్చి లేదన్నారు. బిసి డిక్లరేషన్ ప్రకటించిన తనకే పిసిసి చీఫ్‌గా బాధ్యత రావడం సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. గాంధీ భవన్‌లో మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లతో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టిన తనకు మంచి పేరు వచ్చిందన్నారు. ఏఐసిసి నాయకురాలు మీనాక్షి నటరాజన్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జిగా రావడం సంతోషకరమని అన్నారు. తాము చేపట్టిన పాదయాత్రకూ మంచి స్పందన వస్తున్నదని ఆయన వివరించారు.

### క్రమశిక్షణ విషయంలో కఠినం..

పార్టీ క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా, కోమటిరెడ్డి బ్రదర్స్ నిక్కచ్చిగా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతారని ఆయన అన్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో కొంత అయోమయం ఉందని, అంతా సర్దుకుంటుందని ఆశిస్తున్నాని ఆయన చెప్పారు. కాంగ్రెస్‌లో బ్రేకులే కాకుండా సడెన్ బ్రేకులు కూడా ఉంటాయని ఆయన నవ్వుతూ అన్నారు.

### పదవుల భర్తీ వేగవంతం..

వారం, పది రోజుల్లో పార్టీ జిల్లా కమిటీల ప్రక్రియ పూర్తి చేయాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పలు కార్పోరేషన్ల చైర్మన్ల పదవులను వచ్చే నెల భర్తీ చేస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కార్పోరేషన్ల పదవులను భర్తీ చేస్తామన్నారు. వచ్చే నెలలో సభ్యత్వ నమోదు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# నిమజ్జనానికి వేళాయే!

నిర్ణయించుకున్నారు. బాలాపూర్ గణపతి సాయంత్రంలోపు హుస్సేన్‌సాగర తీరానికి చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మహా గణపతి నిమజ్జనానికి హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో హుస్సేన్‌సాగర్‌లో 25అడుగుల లోతుకు పూడిక తీశా రు. ఖైరతాబాద్ గణేశ్ ఎత్తు, వెడల్పు కొలతలు తీసుకొని హుస్సేన్‌సాగర్‌లో పూడికతీత ప్రక్రియ ను పూర్తిచేశారు. 2 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించినట్టు అధికారులు వెల్లడించారు. భక్తుల కోసం 309 మొబైల్ టాయిలెట్లు, 102 మి నీ టిప్పర్లు, 125 జేసీబీలను ఏర్పాటు చేశారు. 10,500 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి ప్రాసెసింగ్ యూనిట్లకు తరలించారు. చెత్త సేకరణ కోసం 5 లక్షల ట్రాష్ బ్యాగ్స్‌ను కూడా అధికారులు పంపిణీ చేశారు.

### బాలాపూర్ శోభాయాత్ర

బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు వినాయకుడి ఊరేగింపు 19 కి.మీల ప్రధాన మార్గంతో పాటు.. గ్రేటర్ వ్యాప్తంగా 303 కి.మీలమేర గణనాథుల శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గాల్లో ఈపాటికే 11,442 గుంతలు పూడ్చామని బల్ది యా వెల్లడించింది. నిమజ్జనం రోజున నగర విధు ల్లో 14,486 మంది పారిశుధ్య కార్మికులను నియమించారు. గణేశుడి శోభాయాత్ర మార్గాల్లో అదనపు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. హుస్సేన్‌సాగర్‌లో అత్యవసర సేవలకు తొమ్మిది బోట్లు, ఇతర ప్రాంతాల్లోనూ ప్రత్యేక బోట్లతోపాటు డీఆర్ఎఫ్ టీంలను, 200 గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉన్నారు. విద్యుత్ విభాగం కంట్రోల్ రూం, 9 వేల మంది సిబ్బంది, అధికారులు విధుల్లో ఉన్నారు. మహా నిమజ్జనం రోజున భక్తులకు తాగునీటికి కొ రత లేకుండా వాటర్‌బోర్డు నగరవ్యాప్తంగా 123వాటర్ క్యాంపులను ఏర్పాటు చేసింది. 35 లక్షల వాటర్ ప్యాకెట్లను అందుబాటులోకి తీ సుకురానున్నారు. శోభాయాత్ర కొనసాగే ప్రాం తాల్లో మ్యాన్‌హోల్ మూతలు పరిశీలించి అవసరమైన చోట్ల మరమ్మతు పనులు పూర్తిచేశారు. వాట ర్ లీకేజీలు, సీవరేజీ ఓవర్‌ఫ్లోలు లేకుండా ముం దస్తు తగు చర్యలు చేపట్టారు.

### 30వేల మందితో బందోబస్తు

నిమజ్జనం రోజున 30వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలీసు విభాగాల సిబ్బంది. పారామిలిటరీ, రిజర్వ్ ఫోర్స్‌తో పాటు జిల్లాల నుంచి పోలీసు సిబ్బంది, అధికారులతో బందోబస్తు ఏర్పా ట్లు చేశారు. నేటి (సెప్టెంబరు 6) ఉదయం 6 గం టల నుంచి రేపు (7వ తేదీ) సాయంత్రం 6 గం టల వరకు నగరంలో మద్యం, కల్లు, విక్రయాలు నిలిపి వేయాలని పోలీసు కమిషనర్‌లు ఆదేశాలు జారీచేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటి తెలిపారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు పరిసరాల మార్గాల్లో దాదాపు 44 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తుల కోసం 7 మెడికల్ క్యాంపులు, అత్యవసర పరిస్థితులో రోగులను ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు తరలించడానికి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 56,187 తాత్కాలి క లైట్లను ఏర్పాటు చేశారు. 839.42 కి.మీ. పొడవునా చెట్ల కొమ్మలను తొలగించి, మార్గాల్లో 100 శాతం వెలుగు ఉండేలా చూశారు. పనిచేసే వర్క ర్లు, క్రేన్ ఆపరేటర్లకు విశ్రాంతి ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో 1,80,000కుపైగా విగ్రహా లు సురక్షితంగా నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. భద్రతకు సంబంధించి పోలీ సు భద్రత, షీ టీమ్స్ ఇతర బృందాలు ఏర్పాటు చేశారు.

# బాన్సువాడలో పోచారం ఓడిపోవడం ఖాయం

బాన్సువాడ ని యోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు, వందలాది కార్యకర్తలు కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్, మాజీ ఎంపిపి కోటగిరి వల్లేపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసి బాన్సువాడ నార్ల రత్నకుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొట్టె గజేందర్, మాజీ సర్పంచులు పద్మ మొగులయ్య, బంజా గంగారాం, కురలేపు నగేష్, మాజీ కో–ఆప్షన్ హకీమ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, నామ నాగేశ్వర్‌రావు, మాజీ ఎంఎల్ఎలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని కెటిఆర్ అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. పోచారం ఎంఎల్ఎ పదవి పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితం తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారని, కానీ బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా తెలంగాణ తెచ్చిన పార్టీలో ఉన్నామని చెప్పుకోవచ్చని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని కెటిఆర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు. యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని కెటిఆర్ అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# అమెరికా ఒత్తిడిని పట్టించుకోం..

ఆమె మరోసారి గుర్తుచేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ పరోక్ష ఆర్థిక సాయం అందిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆగస్టు 27 నుంచి భారత్‌పై మొత్తం 50 శాతం దిగుమతి సుంకాన్ని ఆయన విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం

2022 నుంచి ఇప్పటివరకు జరగని సుదీర్ఘ సంపూర్ణ చంద్ర గ్రహణం ఈనెల 7,8 తేదీల్లో దేశం లోని అన్ని ప్రాంతాలకు కనువిందు చేయనుంది. 2018 జులై 27 తరువాత దేశం లోని అన్ని ప్రాంతాలకు సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్శించే అవకాశం రావడం ఇదే మొదటిసారి అని ఖగోళశాస్త్రవేత్తలు వెల్లడించారు. తదుపరి సంపూర్ణ చంద్రగ్రహణం 2028 డిసెంబర్ 31న జరుగుతుందని ఆస్ట్రానామికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) పబ్లిక్ అవుట్‌రీచ్ అండ్ ఎడ్యుకేషన్ కమిటీ ఛైర్ దివ్య ఒబెరాయ్ వెల్లడించారు. గ్రహణాలు అరుదుగా జరుగుతుంటాయి. ప్రతిసారి సంపూర్ణ గ్రహణం ఏర్పడదు. ఎందుకంటే సూర్యుని చుట్టూ పరిభ్రమించే భూ కక్ష కు 5 డిగ్రీలు ఏటవాలుగా చంద్రుని కక్ష ఉంటుందని చెప్పారు. సూర్యునికి, చంద్రునికి మధ్య భూమి వచ్చినప్పుడు దాని నీడ చంద్రునిపై పడి చంద్రగ్రహణం సంభవిస్తుందన్నారు. 7 వ తేదీ రాత్రి 8.58 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని వీక్షించడానికి ఎలాంటి సాధనాలు అవసరం లేదని నేరుగా చూడవచ్చని సైన్స్, కమ్యూనికేషన్, పబ్లిక్ అవుట్ రీచ్, ఎడ్యుకేషన్ సెక్షన్ హెడ్ నీరజ్ మోహన్ రామానుజం వివరించారు. పాక్షిక గ్రహణం 7 వ తేదీ రాత్రి 9.57 నుంచి కనిపిస్తుందని, సంపూర్ణ గ్రహణం రాత్రి 11.01 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. 11.01 నుంచి 12.23 గంటల వరకు 82 నిమిషాల పాటు సంపూర్ణ చంద్రగ్రహణం ఉంటుందని, పాక్షిక గ్రహణం దశ రాత్రి 1.26 గంటలకు పూర్తవుతుందని, 8 వ తేదీ తెల్లవారు జామున 2.25 గంటలకు గ్రహణం వీడిపోతుందని వివరించారు. సింగిల్ వెబ్ పేజీ ద్వారా ఈ గ్రహణం ప్రత్యక్ష ప్రసారం ప్రజలు సందర్శించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. భారత దేశంలో చంద్రగ్రహణం వేళ ప్రజలు అనేక విశ్వాసాలతో నియమాలు పాటిస్తుంటారు. ఆహారం, నీళ్లు తీసుకోకుండా ఉపవాసం ఉంటారు. దుష్టశక్తి ఆవరిస్తుందన్న భయంతో ఎక్కడికీ వెళ్లరు. కొందరు గర్భిణులకు, పుట్టబోయే బిడ్డలకు గ్రహణం ప్రమాదమని భావిస్తుంటారు.

# ధన, భూదాహంతో ధరణిని తీసుకొచ్చారు ::: సిఎం రేవంత్

హైదరాబాద్: భూమికి, తెలంగాణ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని.. రాష్ట్రంలోని అన్ని పోరాటాలు భూమి చుట్టు తిరిగాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో గ్రామ పాలన అధికారులకు సిఎం స్వయంగా నియాపక పత్రాలు అందజేశారు. అనంతరం సిఎం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో రెవెన్యూశాఖ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని.. రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో ఆర్టిసి, సింగరేణి, విద్యుత్ శాఖ కార్మికులు పాల్గొన్నారని పేర్కొన్నారు. "ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సిఎం మేలు చేస్తారని అందరూ ఆశించారు. కానీ, గత ప్రభుత్వ హయాంలో సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా పట్టించుకోలేదు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించింది. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని విఆర్‌వో, విఆర్ఎలను తొలగించారు. విఆర్‌వొ వ్యవస్థను తొలగించకపోతే వారి దుర్మార్గాలు తెలుస్తాయని భావించారు. ఎన్నికల ముందు ఎవరిని పలకరించినా ధరణి సమస్యలు విన్నవించేవారు. ధరణిని బంగాళఖాతంలో పడేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాను" అని సిఎం తెలిపారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదని.. వారి సమర్థత గుర్తించి ఇచ్చామని రేవంత్ పేర్కొన్నారు. "ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ప్రజలకు ధరణి వల్ల సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జివివొలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను గ్రామపాలన అధికారులు పరిష్కరించాలి. ఎంత మంచి వ్యవస్థ అయినా.. ఒక 5 శాతం తప్పులు జరుగుతాయి. ఏదైనా తప్పు జరిగితే వ్యవస్థను మొత్తం రద్దు చేస్తామా? ఇంట్లో ఎలుక దూరితే దాన్ని చంపుతామా?.. ఇంటిని తగలబెడతామా?" అని సిఎం ప్రశ్నించారు. రెవెన్యూ ఉద్యోగులు దుర్మార్గులు అనేలా గత ప్రభుత్వం చిత్రీకరించిందని సిఎం మండిపడ్డారు. "రెవెన్యూ వ్యవస్థలో ఏదో చిన్న తప్పులు జరిగాయని రద్దు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకు కూలిపోయింది.. మరి వాళ్ల పార్టీని రద్దు చేస్తారా? గ్రామపాలన అధికారులు సక్రమంగా పని చేస్తారని కేబినెట్‌కు హామీ ఇచ్చాను. భూమి మీద ఆధిపత్యం చెలాయించాలనుకోవడం అసాధ్యం. నిజాంలకు ఏ విధంగా గుణపాఠం చెప్పారో.. గత ప్రభుత్వ పాలకులకు అలాంటి గుణపాఠం చెప్పారు" అని సిఎం పేర్కొన్నారు.

# విద్యారంగాన్ని సంస్కరిద్దాం

ఆ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పనిచేస్తేనే నేను రెండోసారి సీఎం అవుతాను. ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడొచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా. ప్రైవేట్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారు. టీచర్లకు జీతాలిచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు. మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల నిర్వహణకు ఏటా రూ.130 కోట్లు మంజూరు చేస్తున్నాం'అని తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కొన్నిసార్లు విషపూరితం కావటం దురదృష్టకరమని సీఎం అన్నారు. పాఠశాలల్లో ముధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని కోరారు. అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. అప్పుడప్పుడు తాను కూడా విద్యార్థులతో కులిసి భోజనం చేస్తానని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు పెరిగాయని చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కన్నా మంచి విద్యను అందిస్తామని టీచర్లు ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు. విద్యకు బలమైన పునాది అవసరమని సీఎం అన్నారు. 'విద్యార్థుల నైపుణ్యం పెంచు కోవడం కీలకం. దీని దృష్టిలో ఉంచుకునే వరల్డ్ బెస్ట్ మోడల్‌గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశాం. దేశ ప్రతిష్టను పెంచేలా తెలం గాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం' అని వివరించారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ తెస్తున్నామని ప్రకటించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురుపూజోత్సవ విశిష్టతను, గురువులకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ఎమ్మెల్సీలు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య, సాంకేతిక విద్య కార్యదర్శి దేవసేన తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అవార్డులు అందించారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.

# రంగిన్ యూత్ ఆధ్వర్యంలో బేగంబజార్‌లో భారీ మూడు ముఖాలతో విగ్నేశ్వరుడు

## భక్తులను అమితంగా ఆకట్టుకుంటున్న విగ్నేశ్వరుడు

## ప్రతిరోజు 10 వేలకుపైగా భక్తులు సందర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 05: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బేగంబజార్ స్వస్తిక్ మిర్చి చౌరస్తా వద్ద రంగీన యూత్ క్లబ్, రంగిన్ వ్యాయామశాల సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్షులు భవాని శంకర్ చౌదరి, కోశాధికారి సత్యనారాయణ భగత్, భోళారంజి, విజయ శంకర్ చౌదరి, రూప్ చంద్ చౌదరి, బజ్జు పైల్వాన్, నందు శంకర్, పవన్ గోప్, రాజారాం చౌదరి ల నేతృత్వంలో సుమారు 20 ఫీట్లు ఎత్తున్న మూడు ముఖాల భారీ గణనాథుని ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా బేగంబజార్ లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లు వీరుస్తుంది. ఈ సందర్భంగా భవాని శంకర్ చౌదరి, విజయ శంకర్ చౌదరి లు మాట్లాడుతూ.. బేగంబజార్ లో గత 48 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రుల్లో వివిధ



రూపాలలో గణనాథులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించే నిర్వహించుకునే ఆనవాయితీ వస్తుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటల వరకు భక్తులు వేల సంఖ్యలో విగ్నేశ్వరుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి మూడు ముఖాలతో ఉన్న విగ్నేశ్వరుని ఏర్పాటు చేయడంతో భక్తులు అమితంగా ఆకట్టుకుంటున్నారు. ఈనెల 6న అనంత చతుర్ధిని పురస్కరించుకొని సామూహిక గణేష్ ఉత్సవాల్లో భారీ వాహనం పైన భాజా భజంత్రీల మధ్య విఘ్నేశ్వరుని సాగర తీరాన తీసుకువెళ్లి నిమజ్జనం చేస్తామని ఆయన తెలిపారు,, వచ్చే ఏడాది కూడా మరింత ఉత్సాహంతో ఈ గణేష్ ఉత్సవాల నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 11 రోజుల పాటు నిర్వహించిన ఈ గణేష్ ఉత్సవాలకు స్థానిక పోలీసులు ఎంతో సహకార సహకారాలు అందించారని వారి సేవలు మరువలేనివని శివశంకర్ చౌదరి తెలిపారు.



## భక్తుల సర్వ విఘ్నాలు తీర్చే దేవుడు వినాయకుడు

### నీలం మధు ముదిరాజ్..

### ఖైరతాబాద్ బడా గణేశుడిని దర్శించుకున్న నీలం..

ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడు భక్తుల సర్వ విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు ప్రసాదించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఖైరతాబాద్ లోని బడా గణేశుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రసిద్ధి చెంది, భక్తుల కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ మాధురి, గంగాధర్ యాదవ్,నిశాంత్, మొగల్, సందీప్, రాజు,అజయ్, చిన్న, ఖైరతాబాద్ యూత్ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5(వాయిస్ టుడే): వినాయక చవితి ఉత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ తాండాలో బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27 వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు భిక్షపతి నాయక్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, స్థానిక నాయకులు ప్రవీణ్ నాయక్, ప్రసాద్, యాదగిరి, విజయ్, మోహన్, నర్సింగ్, కుమార్, భాను, శంకర్, మహేందర్, వంశీ, జగదీష్, మరియు అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## గణనాధుని పూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్, బాపునగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యతిథిగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వల్లభాయ్ పటేల్ నగర్, బాపునగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కారించి..చిరు జ్ఞాపకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 128 డివిజన్ ప్రెసిడెంట్ పండరి, రామిరెడ్డి,131 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య ముదిరాజ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బంటు నరేష్, రాము, మనోహర్, ప్రతాపరెడ్డి, మాణిక్య రెడ్డి, యాదగిరి, మధుసూదన్, నరేందర్ రెడ్డి, సాయి ప్రతాప్, వినయ్, విష్ణు ఆది, రామకృష్ణ, హర్ష, నూతన్, పాటు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం గ్రామ జై భజరంగబలి యువజన సంఘం ఆధ్వర్యంలో 36వ అన్నదాన కార్యక్రమం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండల రుద్రారం గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని జై భజరంగబలి యువజన సంఘం అధ్యక్షులు జొన్నాడ శ్రీనివాస్ మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి మండపంలో ఆ గణనాధుని కి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గత 36 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారూ గణపతి మండపం ఆవరణంలో భజన సంకీర్తనలతో భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పృథ్వీరాజ్ రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నె రాజు మాజీ వార్డు సభ్యులు నాయి కోటి శ్రీనివాస్, పే%శీ%టేష్ మరియు మాజీ వార్డు సభ్యులు జై భజరంగబలి యువజన అధ్యక్షులు జొన్నాడ శ్రీనివాస్, కమ్మరి రామకృష్ణ చారి, వడ్ల రాజు,శ్రీధర్ చారి గంటల సాయికుమార్, హనుమంతు శ్రీనివాస్, చెరుకుపల్లి వాసుదేవ్, చెరుకుపల్లి నర్సింహులు,దుర్గపు వెంకటేష్, నాయి కోటి సంతోష్, పాపని శ్రీశైలం మరియు జై భజరంగబలి యువజన సంఘ సభ్యులు, కాలనీవాసులు, గ్రామ పెద్దలు ప్రజలు, వినాయక మండపల సభ్యులు, వివిధ సంఘాల యువకులకు, తదితరులు పాల్గొన్నారు

# గీతం హైదరాబాదులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## ఉత్తమ అధ్యాపకుడు, సిబ్బందికి అవార్డుల ప్రదానం, నగదు పురస్కారాలు అందజేత



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : యువ మనస్సులను రూపొందించడంలో విద్యావేత్తలు, మార్గదర్శకుల అమూల్యమైన పాత్రను గౌరవించ డానికి, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా భారతదేశంలోని అత్యంత విశిష్ట పండితులలో ఒకరు, దేశ రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుని, ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో భాగంగా, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఉత్తమ సహాయ సిబ్బంది అవార్డులను ప్రదానం చేయడం ద్వారా గీతం అత్యుత్తమ కృషిని గుర్తించింది. ఉత్తమ ఉపాధ్యాయుడికి రూ.60 వేలు, ఉత్తమ సహాయ సిబ్బంది (ఇన్-హౌస్, అవుట్ సోర్స్) ఒక్కొక్కరికి రూ.40 వేల నగదు పురస్కారాలను అందజేశారు.

స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయశేఖర్ జాలిపర్తి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుబీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ కె. సత్యనారాయణతో పాటు ఆతిథ్య విభాగం (ఆహార తయారీ) సూపర్ వైజర్ అమర్జిత్ కుమార్ కు ఉత్తమ సహాయ సిబ్బంది అవార్డులను ఇచ్చి సత్కరించారు. ఈ అవార్డులను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అందజేశారు. అవార్డు గ్రహీతల అంకితభావం, నిబద్ధత, సంస్థకు వారందించిన అమూల్యమైన సేవలను ప్రశంసించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి గీతం యొక్క విద్యా నైపుణ్యానికి వెన్నెముకగా నిలుస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. కళాకృతి బృందం శాస్త్రీయ నృత్యాలు, జుగల్ బంది, లలిత సంగీతం అధ్యాపకులు, సిబ్బంది ప్రశంసలు అందుకుంది. చప్పట్లతో ఆడిటోరియం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఆతిథ్య విభాగం, స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో ఓనర్ రవి దగ్గర సన్నీ అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ రవి దగ్గర పని చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. మొత్తం గత సంవత్సరం ఆగస్టు నెల లో కార్మికుడు సన్నీకి రావాల్సిన వేతనం 27,000/- వేల "ఈరావై ఏడువేల రూపాయలు" ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ రవి నీ ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు సన్నీ తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ రవితో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం, 27,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది....ఫ్యాబ్రికేషన్ కార్మికుడు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## రుద్రారం శ్రీ గణేష్ గడ్డ దేవస్థానంలో నూతన చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి పాలకవర్గ సభ్యుల పదవి బాధ్యతలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి వినాయక చవితి పురస్కరించుకొని ఆ ఈనెల ఆరో తారీకు వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయంలో కొత్తగా ముగ్గురు ధర్మకర్తలను ఎన్నుకుని, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా, హరి ప్రసాద్ రెడ్డిని ఏకగ్రీవంగా కొత్త చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నూతనంగా ఎన్నికైన చైర్మన్ ని, అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లావణ్య మాట్లాడుతూ, రేపు జరగబోయే వార్షిక బ్రహ్మోత్సవం చివరి రోజు జాతర బ్రహ్మోత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా, సిద్ధి గణపతి స్వామివారికి ప్రతిరోజూ అభిషేకం, పల్లకి సేవలు నిర్వహిస్తున్నారని జాతర రోజున ఉదయం విశేష పూజలు స్వామివారికి అభిషేకం, హోమాలు, పల్లకి సేవ లడ్డు వేలం పాట, మరియు ముఖ్యంగా రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు ప్రజలపై సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీ గణేష్ గడ్డ దేవస్థాన ఈవో లావణ్య, ఇన్స్పెక్టర్ రంగారావు,ఈశ్వర్,ధర్మకర్తల మండలి సభ్యులు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభు, పిఎసిఎస్ చైర్మన్ పాండు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న,గోపాల్,మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి,నర్సింహారెడ్డి,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు : మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని.. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో..మేరా ఇండియా సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.సమాజ సేవలో మేరా ఇండియా సోషల్ సర్వీస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, మల్లారెడ్డి, శోభ కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, స్వచ్ఛంద సంస్థ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రిటైర్డ్ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



నాచారం సెప్టెంబర్05(వాయిస్ టుడే):టీచర్స్ డే సందర్బంగా నాచారం డివైజెన్ లో రిటైర్డ్ ఉపాద్యాయుడు అమరేందర్ రావు కి బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాష్ టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ భవిషత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారిని తీర్చిదిద్దే బాధ్యత గురువులైన ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కా ప్రకాష్, వెంకట్ యాదవ్, రవికాంత్, వెంకటరెడ్డి, అంజి యాదవ్, రాజు, ఆర్కే నాయుడు, పడాల శివకర్, సాయిద్ తదితరులు పాల్గొన్నారు. ..

## బీహెచ్ఈఎల్ ప్రముఖ కార్మిక నాయకుడు గాజుల ఎల్లయ్య మృతి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 5 (వాయిస్ టుడే): బీహెచ్ఈఎల్ రామచంద్రపురం యూనిట్ ఐ.ఎన్.టి.యు.సి మాజీ అధ్యక్షులు, ఆల్ ఇండియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ గాజుల ఎల్లయ్య (86) శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో ఆకస్మికంగా మృతి చెందారు. అనతి కాలంలోనే ఆయన ప్రముఖ కార్మిక నాయకుడిగా పేరుపొందారు. 9సార్లు కార్మిక నాయకుడిగా సేవలందించిన ఘనత ఎల్లయ్యకే చెందింది. కార్మికులకు ఏదైనా సమస్య వచ్చిందంటే అర్ధరాత్రి అయినా ఆయన స్పందించి సమస్యను పరిష్కరించేవారు. బిహెచ్ఈఎల్ రామచంద్రపురం యూనిట్లో స్థానికులనే భర్తీ చేయాలని పోరాడిన ఏకైక కార్మిక నాయకుడు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఆయన రెండు కాళ్లు విరిగిపోవడంతో దేశం మొత్తం ఆయన పేరు మారు మ్రోగింది, అలాంటి మహా కార్మిక నాయకుడు ఇక లేరని, భవిష్యత్తులో ఉండబోరని బీహెచ్ఈఎల్ కార్మికులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఆయన పార్థవదేహాన్ని సందర్శనార్థం శనివారం ఉదయం 10 గంటల వరకు ఓల్డ్ ఎం.ఐ.జి లోని ఆయన నివాసం (ఇంటి నెంబరు 510) వద్ద ఉంచనున్నారు, అనంతరం ఉదయం 11 గంటల నుండి బీహెచ్ఈఎల్ మెయిన్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్దకు తీసుకువచ్చి, రామచంద్రపురం స్మశాన వాటికలో అంత్యక్రియలు జరపనున్నారు.

## ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటు..

### ఎల్లయ్య పార్తివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. మాజీ ప్రోటాన్ స్పీకర్ భూపాల్ రెడ్డి.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే..అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్ధివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. బిహెచ్ఎల్ తో పాటు వివిధ పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## నిమజ్జనానికి తరలిన గణనాథుడు

నాచారం సెప్టెంబర్05(వాయిస్ టుడే): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు భక్తుల నుంచి పూజలు అందుకున్న గణనాధులు నిమజ్జనానికి తరలి వెళ్తున్నాయి. లాలాపేట ఇందిరానగర్లో టిఆర్ఎస్ నాయకులు మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. భాజా భజంత్రీలతో వినాయకుని ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ వాసులు పాల్గొన్నారు.




## ఘనంగా శేషంక్ పంతులు పుట్టినరోజు వేడుకలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం కట్ట మైసమ్మ ఆలయ శేషంక్ పంతులు జన్మదిన సందర్భంగా విలేకర్ సమక్షంలో శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేషంక్ పంతులు మాట్లాడుతూ కట్ట మైసమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.నా పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజి,ఆకుల రమేష్ కుమార్, ఆనంద్,రాజు, అనిల్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఈవో వెంకట్రావు



హైద్రాబాద్ సెప్టెంబర్ 05 (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని యాదగిరిగుట్ట ఆలయ ఈఓ ఎస్ వెంకట్రావ్ శుక్రవారం మర్యాద పూర్వకముగా కలిశారు. యాదగిరిగుట్ట దేవస్థాన కార్య నిర్వాహణాధికారిగా కొనసాగిస్తూ అవకాశం కల్పించినందులకు సీఎంకు వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదము సీఎంకు అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానము లాగ యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని అద్భుతముగా ఈ దేవాలయమును అభివృద్ధి చేయాలని సీఎం ఈవోకు సూచించారు. అందుకు కావాల్సిన అనుమతులు ఉత్తర్వులు ప్రభుత్వం నుంచి తీసుకోవాలని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు టెంపుల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఈవో వెంకటరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తు: రేవంత్ రెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 5 (వాయిస్ టుడే): శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం -2025 కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి టీచర్స్ డే సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రాహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ .. ముఖ్యమంత్రులు చాలా మంది రెవెన్యూ, ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖలని వారి దగ్గర పెట్టుకుంటారు. కానీ నేను మీ సోదరుడిగా విద్య శాఖను నా దగ్గర పెట్టుకున్నా, నేనే స్వయంగా విద్య శాఖను పర్యవేక్షిస్తున్నాని అన్నారు .

నేను ఉంటే విద్యా శాఖ బాగుపడుతుందనో, పేద పిల్లలు బాగుపడుతారనో కొందరు నాపై విమర్శలు చేస్తున్నారని, విద్యా శాఖ ఇంకెవరికైనా ఇవ్వాలని విమర్శిస్తున్నారని, విమర్శకులకు నేను ఒకటే చెబుతున్నా విద్యా శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తు న్నానని, పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తమైందన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పదేళ్లు గడిచిందని, మరి అది అమలు జరిగిందా అనేది మీరే ఆలోచించు కోవాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతీ పల్లెకు జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులేనని అన్నారు. ఆనాడు బడికి వచ్చే పిల్లల్నే కాదు తల్లిదండ్రులను ప్రభావితం చేసి ఉద్యమం వైపు నడిపించింది ఉపాధ్యాయులే,పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు, 2017 నుంచి టీచర్ల నియామకాలు జరగలేదని ఆయన అన్నారు.మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేవలం 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేశాం అని తెలిపారు. డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్న ఆలోచన ఆనాటి పాలకులకు ఎందుకు రాలేదు.

విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకుని ఆధిపత్యం చేలాయించాలని ఆనాటి పాలకులు ప్రయత్నించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్శిటీలను నిర్వీర్యం చేశారు. ఉస్మానియా, కాకతీయ వైభవాన్ని కోల్పోయె పరిస్థితి ఆనాడు తీసుకొచ్చారని అన్నారు. మీ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మీ సంఘాలు ఎప్పుడు వచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేశాం. ఎక్కడైనా కొంత ఆలస్యం కావచ్చు కానీ సమస్య పరిష్కరించకుండా ఉండలేదని, తెలంగాణ పునర్నిర్మాణంలో మీ సేవలు అవసరం ఉందన్నారు.

తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, రాష్ట్రంలో ఉన్న 10 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసిన వారు, టీచర్లకు జీతాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని, మౌళిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ బాధ్యత అప్పగించామని, ప్రతీ ఏటా 130 కోట్లు స్కూల్స్ నిర్వహణకు నిధులు మంజూరు చేస్తున్నాం.

చదువొక్కటే పేదల తల రాతను, రాష్ట్రం తలరాతను మారుస్తుందని తెలిపారు. టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్దగా భావించండి, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయండి, అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయని, గతంలో ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గేది, కానీ మన ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 3లక్షలు పెరిగిందని, ఇందులో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా తీర్చిదిద్దుదామని ప్రతినబూనుదామన్నారు.

విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుందని, ప్రపంచ దేశాలతో పోటీ పడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దుతామని, తెలంగాణకు ఒక నూతన ఎడ్యుకేషన్ పాలసీ అవసరం ఉందని, పేద పిల్లల జీవితాలను మార్చేలా ఆ పాలసీ ఉండాలని ఉద్దేశంతో అందుకే ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించేందుకు ఒకే కమిటీని నియమించామని తెలిపారు.

పునాది బలంగా ఉన్నప్పుడే ఎన్ని అంతస్తులైనా కట్టొచ్చు విద్య విషయంలోనూ పునాది బలంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, పాఠశాల విద్యనే కాదు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.వరల్డ్ బెస్ట్ మోడల్ గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నామని

నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని,

65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్ గా ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని, దేశ ప్రతిష్టను పెంచేలా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నామని, మట్టిలో మాణిక్యాలను వెలికి తీయండని ఉపాధ్యాయులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపై ఆసక్తి ఉన్న వారికి గుర్తించి ప్రోత్సహించండి, చదువుతోనే కాదు, క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందని అవగాహన కల్పించండి, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి తప్పుదారిలో పడకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని, తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ ను తీసుకొచ్చామని, విద్యార్థుల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తు, ఆ భవిష్యత్తును మీ చేతుల్లో పెడుతున్నాని,మీరు,నేను కలిసి తెలంగాణను పునర్నిర్మించుకుందాం ఇందుకు అందరూ కలిసి రావాలని సిఎం పిలుపునిచ్చారు.

గురుపూజోత్సవం సందర్భంగా శిల్పకళావేదికలో ఉపాధ్యాయులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు ఎవిఎన్ రెడ్డి, దయానంద్, యూనివర్సిటీ వీసీలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బి కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. వారు మాట్లాడుతూ. ప్రతి శనివారం మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లో అధికంగా పేద ప్రజలు ఉండే ప్రాంతాలలో తన బి కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య క్యాంపు నిర్వహిస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తన బి కే ఆర్.ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఓ.బి.సి అధ్యక్షులు కుమార్ యాదవ్, మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు అక్బర్ భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు యాదవ్,129 డివిజన్ నాయకులు శ్రీశైలం యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. మహేందర్ రెడ్డి, కాలనీ వాసులు మహిళలు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్‌లో ప్రత్యేక పూజలు - అన్నదానాలు

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్పల్లి, సెప్టెంబర్ 5(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 5%దీ% బ్లాక్,7%దీ% బ్లాక్,8%జ% మరియు 17 మధ్యన సెంటర్ రోడ్డులో మరియు 20%జ% వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర నాయకులను సదరు వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు.అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు .ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి సమైక్యతకు మారుపేరే ఈ నవరాత్రి ఉత్సవాలు అని అన్నారు,అదేవిధంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని శ్రీధర్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి,పర్వతాలు యాదవ్,గంగుల రాజిరెడ్డి,మాయ రాజయ్య,సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాలనర్సయ్య,మల్లేశ్ యాదవ్,డాకురి అక్కిరెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, శరత్ రెడ్డి,యాదగిరి వడ్డెర,అరుణ గుప్త,రాజు గుప్త,సంతోష్ గుప్త, సాంబశివుడు,బి వి కే శ్రీకాంత్,శేఖర్ రెడ్డి, సాయి,ఎల్లా రెడ్డి, సత్యనారాయణ, నర్సింహులు, పాండు, శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రవి, కృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి, దేవయ్య, రవీందర్ రెడ్డి, రాజు,ప్రభావతి,పద్మ నాయకులు మరియు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## మూసా పేట గ్రామంలో 33 అడుగుల భారీ గణపతి విగ్రహానికి విశేషపూజలు

### వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు



కూకట్పల్లి, సెప్టెంబర్ 5(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గ్రామంలో అతిపెద్ద భారీ గణపతి మండపం వద్ద నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ గణపతి విగ్రహం మూసాపేట్ గ్రామపంచాయతీ ఉన్నప్పటి నుండి వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు తో మొదటిగా మూడు అడుగులతో మొదలుకొని ఇంతింతై వటుడింతై అన్నట్టుగా అన్నచందంగా నేడు 33 అడుగుల భారీ గణపతి ప్రధాన అర్చకులు తూండ్ల కమలాకర్ శర్మ మరియు భక్తులచే గననాధుడు పూజలు అందుకుంటున్నారు.మూసాపేట్ వినాయక పత్యేకత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోమొదటి విగ్రహం ఖైరతాబాద్, రెండవ తయ్యారి విగ్రహంగా నాటి రంగారెడ్డి జిల్లా లో మొదటి గా తెలంగాణ లో మేడ్చల్ మల్కాజిగిరి మొదటి భారీ గణపతి విగ్రహంగా పూజలు అందుకున్నారు. ఈ నవరాత్రుల ఉత్సవాలలో టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు తూము శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి తూము వేణు కార్యవర్గ సభ్యులు తూము నర్సింగ్ రావు, తూము శ్రీనివాస్, ఉప్పు రాము, గున్నాల రాము, సక్కురు బాబురావు,భాశెట్టి ప్రభాకర్,వడ్ల వెంకటేష్,కోడిచర్ల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు





బంజారాహిల్స్, సెప్టెంబర్ 5(వాయిస్ టుడే) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు నిఖిల్ చంద్రలు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం వద్ద వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు గణనాథుడిని ప్రతిష్ఠించి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు.నిమజ్జనానికి బయలుదేరడానికి ముందు వినాయకుడికి శుక్రవారం విజయలక్ష్మీ, నిఖిల్ చంద్రలు పూలమాల వేసి,హారతినిచ్చి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గంగాభవాని తన కుమారులు సౌరవ్,సనవ్ లతో కలిసి గణనాథుడికి కొబ్బరికాయలు కొట్టి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారికి ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు ముద్దంగుల కృష్ణ, గగులోతు నవీన్ నాయక్,యరగాని పృథ్వీ గౌడ్,ముకుంద అనిల్ పటేల్,అనంతుల శ్రీనివాస్ గౌడ్, మల్యాల శేఖర్, నాగిరెడ్డి, ముకరా దుర్గాప్రసాద్, దండు రాజు ధూదిగామ సాత్విక్, జ్యోతి, సంతోష్ తదితరులు విజయలక్ష్మీ, గంగా భవాని, నిఖిల్ చంద్ర, స్థానిక ప్రముఖులను శాలువాలతో సత్కరించి వినాయకుడి చిత్రపటాలను బహుకరించారు. వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు అందజేసిన విఘ్నేశ్వ రుడి లడ్డూ ప్రసాదాన్ని నిఖిల్ చంద్ర భక్తిప్రపత్తులతో స్వీకరించి తలపై పెట్టుకుని తన నివాసంలోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు"జై గణేశ జైజై గణేశ" అంటూ నినాదాలు చేశారు.



## వినాయకుని నిమజ్జనంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 5 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, శ్రీరామ్ నగర్, పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, గోపినగర్ మరియు పలు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమర్జన, పూజ కార్యక్రమాలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి నిమర్జన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను ప్రతిష్టించి భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం ప్రజలు, భక్తులు, నిర్వాహకులు నియమ, నిబంధనలు పాటిస్తూ పోలీస్, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో నిమర్జనం జరుపుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, యువ నాయకులు ప్రీతం మిర్యాల, దాకయ్య గౌడ్, వినయ్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, రమేష్, మహేందర్, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, అలీ, మహేందర్ సింగ్, రాజశేఖర్, రంజిత్ సాగర్, రవికిరణ్, సత్యనారాయణ, రమేష్, శ్రీకాంత్, సుమన్, సాయికిరబ్ గౌడ్, సమీర్, సాయి, వినాయ్, నాందేవ్, నరేందర్, సలీం, ఉమా, అఖిల్, భరత్ మహిళలు స్వరూప, లక్ష్మి, సుధారాణి, సౌజన్య, జయ, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతా యూత్ అసోసియేషన్ వినాయక మంట పమువద్ద ప్రత్యేక పూజలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీ మహిళలు. యూత్ సభ్యులు వినాయక మంట పమువద్ద ప్రత్యేక పూజలు జరిపించినారు. మహిళలు హొూమం పూజలో పాల్గొన్నారు. నవరాత్రులు పూజలు జరిపించారు పూలు పండ్లు నైవేద్యాలతో పూజలు జరిపించినాడు ఈరోజు గల్లీ మహిళలు సభ్యులు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం అధిక సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. గల్లీ మహిళలు ఒకే రంగు చీరలు కట్టుకొని ఆసక్తిగా ఆనందంగా నిర్వహించారు. మహిళలు కుంకుమ అర్చన అధిక సంఖ్య లో పూర్తి చేసుకున్నారు గణపతి నవరాత్రులు పూజలు అందుకొని విగ్నేశ్వరుడి. నిమజ్జనం చేయడం జరిగింది.

## జయములివ్వు బుజ్జిగణేశా..

### – నారబోయిన ఉపేందర్ లావణ్య దంపతుల గణపతి లడ్డు కైవసం



పెద్దవంగర, సెప్టెంబర్ 5 (వాయిస్ టుడే): మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం పలువురి ఆధ్వర్యంలో అన్నదానాలు, లంబోధరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండపాల్లో వివిధ రూపాల్లో కొలువైన వినాయకుడిని దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. అనేక మండపాల్లో నిర్వాహకులు నిమజ్జన ఊరేగింపుకు ముందు గణపతి లడ్డూ వేలం నిర్వహించారు. లడ్డూను కైవసం చేసుకోవడానికి భక్తులు పోటీ పడి డబ్బును లెక్క చేయకుండా బిడ్లు వేశారు.

ఈ క్రమంలో చిట్యాల గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో జరిగిన లడ్డు వేలంలో సీనియర్ యూత్ నాయకులు నరబోయిన ఉపేందర్ – లావణ్య దంపతులు గణపతి లడ్డూను కైవసం చేసుకున్నారు. భక్తుల హర్షధ్వానాల నడుమ జరిగిన ఈ వేలం ఉత్సవానికి విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఉపేందర్ – లావణ్య దంపతులు మాట్లాడుతూ, "వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాం. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలి. గణపతి ఉత్సవాలు సామాజిక ఐక్యతను చాటిచెప్పే పండుగలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అజయ్ ప్రశాంత్, అజయ్ రాము, అజయ్ హరి ప్రసాద్, రాజు పాల్గొన్నారు.



## న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 05 : కరీమాబాద్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ప్రారంభించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎదుగుదలకు ప్రధాన పాత్ర పోషించేది ఉపాధ్యాయులే అన్నారు. దేశాభివృద్ధికి ఉపాధ్యాయులే ప్రధానము అన్నారు. అలాగే తన చిన్నప్పటి గురువులను తలుచుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థి ఎదుగుదలకు ఉపాధ్యాయులు చేసే కృషిని వారు కొనియాడారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు మండల కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధుల మంజూరు కై విన్నపం



మల్యాల (వాయిస్ టుడే) 5 సెప్టెంబరు : మల్యాల మండల మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికై మండలం లో గల అన్నిగ్రామాల కుల సంఘాల సహకారం తో రెండు గుంటల ప్లాట్ కొనుగోలు ద్వారా సమకూర్చుకునగా ... నూతన భవన నిర్మాణ నిధుల మంజూరు నిమిత్తమై చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారిని మండల సంఘ ప్రతినిధులు గురువారం రోజున కల్సి విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తయ్య పటేల్ మరాటి , శ్రీనివాస్ పటేల్ మరాటి , గంగాధర్ పటేల్ దోనకంటి , సురేష్ పటేల్ నులుగొండ , శ్రీనివాస్ పటేల్ ముద్దం , మల్లేశం పటేల్ గాండ్ల , ప్రవీణ్ పటేల్ దిండు , రమేష్ పటేల్ వంగల తదితరులు పాల్గొన్నారు.



## వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన ఘననాదుడికి ప్రత్యేక పూజలు

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 5(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గత 50సంబత్సరాలు పూర్తిచేసుకున్న కూకట్ పల్లి వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన ఘననాదుడికి ప్రత్యేక పూజలు చేసి లాంభోదరుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరపై ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు, కోశాధికారి అర్షనపల్లి సూర్యారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మేకల సుదర్శన్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## పాటిలో ఘనంగా గణేష్ నిమజ్జనం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని పాటి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. నేతాజీ యువజన సంఘం, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం శోభాయాత్రతో, సాంస్కృతిక సాంప్రదాయ ,భజన సంకీర్తనలతో మహారాష్ట్ర డోల్ బాజా తో మరింత శోభాయమానంగా సాగింది. నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు సామ కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లక్ష్మన్ ల ఆధ్వర్యంలో ఈ శోభాయాత్ర జరిగింది. యువత నృత్యాలు చేస్తూ, భజన పాటలు పాడుతూ గణపయ్యను ఊరేగించారు. గ్రామంలో తిరుగుతూ సాగిన ఈ యాత్రలో భక్తులు భక్తిశ్రద్ధలతో గణేశుడికి నిమజ్జనం చేశారు.

గణపతి ఆశీర్వాదంతో నేతాజీ యువజన సంఘం స్థాపించి 43 ఏళ్లు పూర్తి చేసుకుందని, వచ్చే ఏడాది మరింత ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సునీత గోపాల్ యాదవ్, నరప్ రెడ్డి, భద్రయ్య, అనంత రెడ్డి, వైకుంఠ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, కె.రాజుతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సాయి తేజ కాలనీలో గణపతి మండపం వద్ద వైభవంగా లక్ష్మీదేవి కుంకుమ అర్చన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని వినాయక చవితి నవరాత్రు పురస్కరించుకునిసాయి తేజ కాలనీలో గణపతి మండపం వద్ద లక్ష్మీదేవి కుంకుమ అర్చన కార్యక్రమం వారి సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో గణపతి మండపం ఆవరణం వద్ద మహాలక్ష్మి కుంకుమ అర్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు కాలనీ మహిళలు భక్తి శ్రద్ధలతో భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ మహాలక్ష్మి కుంకుమ అర్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజలో భక్తులు మహిళలు 50 మందికి పైగా మహిళలు తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న పసుపు, కుంకుమ, పూలతో లక్ష్మీదేవిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని భక్తులందరూ గణపతి మరియు అమ్మవారి అనుగ్రహం ఆశీర్వాదం కాలనీవాసులు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. ఈ పూజలో పాల్గొన్న మహిళలకు పండితులు ఆశీస్సులు ప్రజలపై ఉండాలని అన్నారు.



## సాధన రెసిడెన్సీలో గణేష్ లడ్డూ వేలం

హన్మకొండ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 05 : వరంగల్ హంటర్ రోడ్ సంతోష్‌నగర్ సాధన రెసిడెన్సీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం లడ్డూ వేలం జరిగింది. ఈ వేలం పాట లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను రూ.16,316లకు అప్పే వేణుమాధవ్ శర్మ, ప్రవీణ దంపతులు వేలం పాట లో గెలుచు కొన్నారు. శ్రీ మహా గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడు అందరి పై ఉండాలని వేణుమాధవ్ దంపతులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిట్టిమల్ల చంద్రయ్య, మనోహర్ రెడ్డి, ఈశ్వర్, చంద్రమోహన్, సందీప్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విజేత దంపతులకు లడ్డూను అందజేసి వారికీ అభినందనలు తెలియజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 6 సెప్టెంబరు 2025



## వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన కేటీఆర్

మెదక్ జిల్లా, సెప్టెంబర్ 05: ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గ భారాస బాధ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న భారాస పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దుబ్బాక శాసనసభ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రతాప్ రెడ్డి స్వగృహంలో వజ్రమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు.మెదక్ జిల్లా మరియు గజ్వేల్ నియోజకవర్గ భారాస పార్టీ అధ్యక్షులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ లో ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

తొర్రూరు, సెప్టెంబర్ 5 వాయిస్ టుడే : బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పేదలు, మధ్యతరగతి మరియు రైతులకు మేలు చేకూర్చే విధంగా జీఎస్టీ స్లాబ్ లు తగ్గించి ఊరట కలిగించిన ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధేశంలో ప్రజలు వాడే తొంబై శాతం వస్తువుల పై, నిత్యావసరాల పై పన్నులు తగ్గించడం స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇదే తొలిసారి అని ఆ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుంది అని తెలిపారు.జీఎస్టీ 28,18,12,5 శాతం స్లాబులను రద్దు చేసి వాటి స్థానంలో రెండే రెండు స్లాబులను ప్రవేశ పెట్టి సామాన్య ప్రజలకు ఊరట కలిగించే విధంగా సంస్కరణలు అమలు చేయడం జరిగింది అని తెలిపారు.మోడీ తీసుకొచ్చిన ఈ సంస్కరణల వల్ల విద్యార్థులు, రైతులు, అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందని, నెక్స్ట్ జన్ జీఎస్టీ తో మోదీ పేదల పక్షపాతి అని మరోసారి నిరూపితమైనదని , వివిధ రకాల పన్నులతో ప్రజల రక్తాన్ని జలగాల్లా పీల్చి పిప్పి చేసిన కాంగ్రెస్ పార్టీ కీ మోడీని విమర్శించే అర్హత లేదని ఎద్దేవా చేశారు.ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సిరిపాటి విశాల్, కిన్నెర రాజ్ కుమార్,ఊర శివ,పురాణ మహేష్,గంధం యాకయ్య,గంధం భాధల్,గంధం శ్రీరాములు, కిన్నెర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యంతోనే మున్సిపల్ కార్మికుని మృతి

తొర్రూరు, సెప్టెంబర్ 5 వాయిస్ టుడే : జిల్లా కేంద్రమైన ములుగులో మున్సిపల్ కార్మికుడు మైద%శీ% మహేష్ మృతికి అధికారులే బాధ్యతవహించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆరోపించారు. మైదం మహేష్ మృతిపై శుక్రవారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో నిరసన తెలిపారు. అనంతరం రవి మాట్లాడుతూ ములుగు లోని మాధవరావు పల్లెకు చెందిన మైద%శీ% మహేష్ గతంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా కొనసాగినప్పుడు మూడు నెలల వేతనం బకాయి ఉందని దాని చెల్లించమని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనీసం పట్టించుకోలేదన్నారు. తన తోటి కార్మికులైన 109 మందికి వేతనాలు అందించి మహేష్ కు అందించని కారణంగా అప్పులోల్ల వేధింపులు కుటుంబ సభ్యుల అనారోగ్యానికి చికిత్స కోసం డబ్బులు లేకపోవడం,సంబంధిత అధికారులను పలుమార్లు వేడుకున్న వాళ్లు దయ లేని వాళ్ళుగా మారి మాట్లాడటంతో మహేష్ తీవ్ర మనస్థాపం గురయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పురికొలిపిన పరిస్థితులకు కారణమైన సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్మికులపై చిన్నచూపు చూస్తున్న అధికారులను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేసారు. మైద%శీ% మహేష్ కుటుంబానికి నష్టపరిహారం కోటి రూపాయలకు పెంచాలని, పిల్లలకి మెరుగైన విద్య అందించాలని, తన భార్యకు మున్సిపాలిటీలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఒక రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో అధికారుల అలసత్వం బాధ్యతారహిత్యంతో ఒక అమాయక, నిరుపేద దళిత కార్మికుడి నిండు ప్రాణం కోల్పోవటమే కాకుండా కుటుంబ పెద్దను కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడిందని అన్నారు.మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతంగా సంబంధిత శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని రవి కోరారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న, అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, బి సోమయ్య, వెంకట రామ నరసయ్య, శ్రీరాములు, ప్రశాంత్, శ్రీకాంత్, నవీన్, ఎలేంద్ర , స్వరూప , యాకమ్మ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

**శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్**

**జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం**

**ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండలి డిప్యూటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్**




హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులే తనను ప్రభావితం చేశారని అన్నారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉపాధ్యాయులు, అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం చాలా గొప్ప విషయం.. అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని అన్నారు. శాసనమండలి సమావేశాలలో ఒకరోజు విద్య పైనే సమావేశం పెట్టామని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి సహా పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. విద్యారంగంలో మనం చేయాల్సిన కృషి ఇంకా ఎంతో ఉందన్నారు. సమాజం పట్ల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలన్నారు. అభ్యసన పద్ధతులను ఉపాధ్యాయులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమైనరీతిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. స్ఫూర్తిగా నిలిచే ఉపాధ్యాయుల కథనాలను చదివి అదే నమూనాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనను అందించాలని కోరుకుంటామని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయులు తమ ప్రభుత్వ పాఠశాలలకు సదుపాయాలు, విద్యార్థులకు సహాయం చేస్తుండడం చూస్తుంటామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశకుడిగా, సలహాదారుగా వ్యవహరించాలని కోరారు. విద్యారంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావాలన్నారు. జిల్లాలో సైన్స్ ఫెయిర్ బాగా జరుగుతున్నాయని, గతంలో మాదిరిగానే సృజనోత్సవం కార్యక్రమాలను తిరిగి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన నిర్వహించాలని సూచించారు. సృజనోత్సవం కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి దోహదపడు తుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి విద్యనే సహాయపడుతుందని అన్నారు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, వివిధ రంగాల వారిని అందించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఒక్క విద్యారంగంలోనే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. తన దృష్టిలో ప్రతి టీచర్ బెస్ట్ యేనని, ఆర్డినరీ టీచర్ అంటూ ఎవరు ఉండరని అన్నారు. తాను వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను చూస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత ప్రతిభను గుర్తించి వారిని ముందుకు నడిపేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. విలువలు కలిగిన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదైతే బోధిస్తారో అది గుర్తుండి పోతుందన్నారు. ప్రతి టీచర్ ఏదో ఒక విషయంలో గొప్పగా ఉంటారని అందుకే ప్రతి టీచర్ ఉత్తములేనని పేర్కొన్నారు. సమాజం బాగుపడాలంటే అది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని అన్నారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , డీఈఓ వాసంతి శాలువాలు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమల రెసిడెన్సీలో ఘనంగా గణేశుని పూజలు

హన్మకొండ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 05 : నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నయీమ్ నగర్ తిరుమల రెసిడెన్సి అపార్ట్మెంట్ వాసులు చివరి రోజు మహా గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అపార్ట్మెంట్ వాసులు చిన్న పెద్ద తరా తామ్యం లేకుండా డ్యాన్సులు ఆనందోత్సవాల మధ్య గణేష్ విగ్రహాన్ని వైభవంగా మేళతాళలతో మంగళహారథులతో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమం లో అపార్ట్మెంట్ అధ్యక్షులు ఎస్ రమేష్, అవినాష్, సాంబయ్య, సదానందం, సురేష్ పున్నం చందర్, రవీందర్, సత్య ప్రకాష్, మహిళలు పిల్లలు పాల్గొన్నారు

## పోలీస్ ప్రశంశ పత్రం అందుకున్న ధర్మసాగర్ పోలీసులు

**అభినందించిన వరంగల్ సీపీ**



కాజీపేట, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో లోని ముప్పారం గ్రామానికి చెందిన ఆలకుంట రాజు అతని భార్యను మంచం కోడుతో కొట్టి చంపగా ఆ కేసులో 18 మంది సాక్షులను కోర్టులో హాజరుపరచగా హనుమకొండ జిల్లా జడ్జి నిందితుడు ఆలకుంట రాజుకు 8 సంవత్సరాలు శిక్షను విధించారు. ఇట్టి కేసులో కేసులో 18 మంది సాక్షులను కోర్టులో హాజరు పరిచి నిందితునికి శిక్ష పడేలా ప్రతిభ కనబరిచిన ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ జన్ను రమేష్, కోర్టు ప్రాసెస్ డ్యూటీ హోంగార్డ్ అంబటి సుధాకర్ రాజు ఇరువురికి వారి విధులను ఎంతో బాధ్యతగా నిర్వహించినందుకు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంస పత్రం అందజేసినారు. కమిషనర్ ఇరువురికి ప్రశంసా పత్రం అందజేస్తూ ఇకపై కూడా వారు వారి విధులను ఇంతే బాధ్యతగా నిర్వహించాలని అభినందనలు తెలియజేశారు. అలాగే ఇరువురికి ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మరియు పోలీస్ సిబ్బంది ఇరువురికి అభినందనలు తెలియజేశారు.

## జీవిత పాఠాలు నేర్పేవారు సద్గురువులు

**టీచర్స్ డే సందర్భంగా గురువుకు వినయ్ భాస్కర్ సన్మానం**



హనుమకొండ, వాయిస్ టుడే: పుస్తకాల్లోని పాఠాలతో పాటు జీవిత పాఠాలు నేర్పేవారు సద్గురువులు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన గురువు రావిశెట్టి రాజేశ్వర్ రావును శుక్రవారం టీచర్స్ కాలనీ లోని ఇంటికి వెళ్లి సన్మానించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతే ఆ నిర్మాతలు గురువులేనని కొనియాడారు. ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఉపాధ్యాయులు వారి జీవితాలను విద్యార్థుల భవిష్యత్ కోసం త్యాగం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా తన గురువు రావిశెట్టి రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యులను వినయ్ భాస్కర్ సన్మానించారు.

## అవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా (వాయిస్ టుడే): సుల్తానాబాద్ పట్టణంలోని మాజీ ఎంపిటిసి సభ్యులు పెద్దపల్లి ఆవోపా జిల్లా సెక్రెటరీ పల్లా సురేష్ నివాసంలో శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయులు గట్టు కిరణ్ కుమార్ విద్య కేజీబీవీ దంపతులను, అలాగే మాడిశెట్టి ఆశాలత శ్రీనివాస్ దంపతులను, సముద్రాల ప్రవీణ్ కుమార్ ల కు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.అవోపా సుల్తానాబాద్ అధ్యక్షులు కొమురవెల్లి కాశీపతి ఆధ్వర్యంలో జరిగిన, ఈ కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర నాయకులు అల్లెంకి లింగమూర్తి , అవోపా సుల్తానాబాద్ సెక్రటరీ రామిడి రవీందర్ , క్యాషియర్ కొమురవెల్లి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ , పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ మాజీ అధ్యక్షురాలు పల్ల అపర్ణ. పలువురు పాల్గొన్నారు.

## సేవాభావానికి మారుపేరుగా నిలిచిన మథర్ థెరిసా

**నేటి తరానికి మథర్ థెరిసా స్ఫూర్తిదాయకం**
**మథర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా**
**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని**



కాజీపేట, వాయిస్ టుడే: ప్రపంచానికి ప్రేమ, దయ, మరియు నిస్వార్థ సేవ అంటే ఏమిటో తన జీవితంతో చూపించిన మదర్ థెరిస్సా నేటి తరం స్ఫూర్దిదాయాకంగా తీసుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మథర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా ఫాతిమా నగర్ కూడలిలో ఉన్న మథర్ థెరిసా విగ్రహానికి వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మథర్ థెరిస్సా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పేదలకు, అనాధలకు మాతృస్నేహాన్ని అందించిన మహత్తర వ్యక్తిత్వం ఆమెదని అన్నారు. ఆమె సేవా దృక్పథం ఈ రోజున ప్రతి ఒక్కరికీ మార్గదర్శిగా నిలవాలని కోరారు. యువతలో సేవా భావం పెంపొందించేందుకు ఆమె జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాయిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ సాగరిక, డివిజన్ అధ్యక్షులు రమేష్, వరంగల్ డయాసిస్ పాలనాధికారి ఫాదర్ విజయపాల్, ఫాతిమా కతిడ్రల్ చర్చ్ విచారణ గురువు ఫాదర్ కాసు మరెడ్డి, విచారణ కమిటీ అధ్యక్షులు బొక్కా దయాసాగర్, విగ్రహ కమిటీ కన్వీనర్ రాజ్ మోహన్ రావు, కూరపాటి వెంకట నారాయణ, సిద్ధిఖీ, తిరునహరి శేషు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## 57 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికై ఉపాధ్యాయులు పాటుపడాలి

## ముఖ్య అతిధి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 5: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి బి నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు . ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులు గా నేర్చుకుంటూనే తరగతి గది లో విద్యార్థుల సర్వతోముఖభి వృద్ధి కై పాటుపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ప్రతీ విషయాన్నీ తాము ముందుగా చదువుకొని విషయం పై పట్టు పెంచుకోవాలన్నారు. విద్యార్థులు హెూంవర్క్ చేసేలా చూడాలన్నారు. విశిష్ట అతిధి అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడుగా వృత్తిని చేసిన రోజులను స్మరించుకుంటూ, ఉపాధ్యాయుల బోధనా విధానాలను బట్టే విద్యార్థులు వారి జీవితాల్లో చిరస్థాయి గా గురువులను గుర్తుంచుకుంటారని అన్నారు.




తాను విద్యార్థిగా, ఉపాధ్యాయుడుగా ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్నని పనిచేసానని, రాష్ట్ర, దేశ స్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా అని అన్నారు. శాసన సభ్యులుగా ఎదగటానికి నాకు పేగుబంధం వున్న ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరు తన దృష్టిలో ఉత్తమ ఉపాధ్యాయులే అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చెర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి విద్య పై మంచి విజన్ వున్నదని, విద్యాశాఖాను తన దగ్గరే ఉంచుకొని ప్రత్యేక సంస్కరణలు తెస్తున్నారు అని అన్నారు.

జిల్లా విద్యాశాఖాదికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం లు చేయటానికి మండలం స్థాయిలో 5000 రూపాయలు, జిల్లా స్థాయిలో 15000 రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు చేసారని, జిల్లా వ్యాప్తంగా 57 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ను గుర్తించి వారికి శాలువా, ప్రశాంస పత్రము, జ్ఞాపిక లను అందచేస్తున్నట్లు తెలిపారు. ట్రైనీ కలెక్టర్ సౌరభ శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు.

నాకు గురువు ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అని కొనియాడారు. నేను ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నానని ఒక గురువు దగ్గర విద్య నేర్చుకుంటున్నానని ఇప్పటికే ఈ కలెక్టర్ దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం తో పాటుగా జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 23 మండలాల లోని ప్రథమ స్థానంలో నిలిచిన 23 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించడం జరిగినది. కార్యక్రమం ప్రారంబానికి ముందు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన స్వాగత నృత్యాలు అద్భుతంగా అలరించాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్, అన్నమణి, పరీక్షల విభాగం అధికారి మాధవరావు, డి సి ఇ బి సెక్రెటరీ నీరజ, కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు పద్మలత , రమాదేవి, కార్యక్రమ నిర్వహణ బాధ్యులు జంకిలాల్, బాలాజీ, నరేష్, ప్రేమ్., ప్రెస్ ఇంచార్జ్ షేక్ దస్తగిరి,. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా (వాయిస్ టుడే): లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం' ను పురస్కరించుకొని మండల పరిధిలోని గర్రెపల్లిలో తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలోని ముప్పై మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, క్లబ్ ప్రతినిధులతో కలిసి అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు సహకారంతో జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుమల్ రావు రానున్న బతుకమ్మ పండుగ దృష్ట్యా వంద కోలాటం కోలలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, గొప్ప విద్యావేత్త, పండితుడు, తత్వవేత్త, దేశ మొట్ట మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేషమైన సేవలను అందించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ ఐదవ తేదీన "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, పూసాల సాంబమూర్తి, తమ్మనవేని సతీష్, పూసాల రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

### ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అందరికీ మంచి జరగాలని నా ఆకాంక్ష మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 5హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులుగా పూజలు అందుకొని నేడు నిమజ్జనం అవుతున్న విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాల ద్వారా వీడ్కోలు పలికారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కటాక్షంతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో కలకలలాడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యూరియా కొరకు రైతులు 2024 లో కొంత ఇబ్బంది పడ్డా కాని 2025 లో మాత్రం యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ప్రాంతంలో రైతులు బంగారం పండిస్తారని అలాంటి రైతులకు వరి పొట్టకొచ్చే సమయం దగ్గర పడుతున్న ప్రభుత్వం ఇంతవరకు యూరియా అందించడం లేదని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏడు సింగిల్ విండోలు ఉన్నాయని గత బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడు రైతులు ఏరియా కొరకు ఇబ్బంది పడలేదని ఎదురు చూడలేదని అన్నారు. మన మంత్రి యూరియా కేంద్రం ఇవ్వడం లేదని అనడం సమంజసం కాదని ఏలాగైనా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా అందించాలని రైతుల పక్షాన కోరారు. ఈరోజు కూడా రైతులు రాత్రలకు పగలనకా యూరియా కొరకు దుకాణాల వెంబడి తిరుగుతున్నారని కొందరు రైతులు ధర్నాలో నన్ను పాల్గొనాలని కోరారని కాని రాష్ట్ర ప్రభుత్వం యూరియా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత సుద్దాల చంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనితారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు ఎడబోయిన తిరుపతిరెడ్డి, రజిని, లింగాల సాయిలు,మాజీ కౌన్సిలర్లు వాళ్ళ సుప్రజా పేరుక భాగ్యరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, కవ్వ వెంకట్రాంరెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్ కన్నోజు రామచంద్రం,బొల్లి శ్రీనివాస్, ఐలేని శంకర్ రెడ్డి, గడ్డం సదానందం కందుకూరి సతీష్, ప్రభాకర్ రెడ్డి, భూక్యా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో "బేసిక్ కంప్యూటర్ స్కిల్స్- సర్టిఫికెట్ కోర్స్" కు దరఖాస్తుల ఆహ్వానం



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 5 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో నూతనంగా "కంప్యూటర్ లో బేసిక్స్ పైన సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రస్తుతం చదువుతున్న వారు, పూర్తి చేసిన వారు, అలాగే హుస్నాబాద్ పట్టణమునకు చెందిన ఆసక్తి గల ఇతర విద్యార్థులు కూడా అప్లై చేసుకోవచ్చని తెలిపారు. డిగ్రీ కళాశాలో కల ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్ లో శిక్షణనిస్తామని తెలిపారు. ఈ కోర్సు లో చేరడానికి కేవలం 300 రూపాయలు ఫీజు చెల్లించి, రెండు నెలలు పాటు శిక్షణ పొందవచ్చని తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్ అందజేస్తామని తెలియజేశారు. ఆసక్తి కలవారు ఆఖరుతేది సెప్టెంబర్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. వివరాలకు కోర్సు కన్వీనర్ డాక్టర్ వడ్నాల చంద్రమౌళి 8897402310 ఫోన్ చేసి కానీ, కాలేజీకి వచ్చి స్వయంగా కానీ సంప్రదించాలని సూచించారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు

### కల్తీ నూనె కల్తీ పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెూటల్లు

### ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ?



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 5హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రోజురోజుకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హెూటల్ పుట్టుకొస్తున్నాయి వాటిలో చాలావరకు కల్తీ నూనె వివిధ పదార్థాలను వాడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వివిధ ఆహార పదార్థాలను తయారు చేసే సందర్భంలో నూనెను మార్చి మార్చి అదే వాడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు అయితే హుస్నాబాద్ పట్టణంలో దాదాపు 25 వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హెూటల్ ఉన్నాయి అయితే ప్రజల యొక్క అవసరాన్ని అవకాశంగా చేసుకొని కల్తీ ఆహార పదార్థాలతో ప్రజలు వారు సంపాదించిందంతా హాస్పిటల్ కి ఖర్చు పెడుతున్నారు మరి ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఎక్కడైనా ఒక సంఘటన జరిగితే తప్ప ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదు మరి పురపాలక సంఘం అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు దాదాపు పట్టణంలో ఉన్న హెూటల్లో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శానిటరీ వ్యవస్థను సక్రమంగా చూసే బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్ ది కానీ సానిటరీ ఇన్స్పెక్టర్ నాకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నాడు కనీసం వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు షాపులను తనిఖీ చేసి వాటిలో సానిటరీ వ్యవస్థ సక్రమంగా ఉందా ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నాయా లేదా అని చూడడం లేదు మరి పై స్థాయి అధికారులు కూడా ఇవి ఏమి పట్టించుకోవడం లేదు కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మంచూరియా అనే ఆహార పదార్థాన్ని నూనెలో వేసిన తర్వాత దాన్ని తీసి మళ్లీ అదేనునను ఎగ్ ఫ్రైడ్ రైస్ వివిధ ఆహార పదార్థాలకు వాడుతున్నారు ఇదంతా జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారి ఇటువైపు చూడరు అసలు హుస్నాబాద్ పట్టణంలో ఏం జరుగుతుంది హెూటలలో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యమైన పదార్థాలు విక్రయిస్తున్నారా లేదా అని పరిశీలించడం లేదుమరి ఎవరిని అడగాలి అని హుస్నాబాద్ పట్టణ ప్రజలు అధికారులు ప్రశ్నిస్తున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని పట్టణంలోని అన్ని హెూటలలో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి కల్తీహార పదార్థాలపై చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు



## ప్రతి కాలనీలో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తా..

### అందరి సహకారంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తాం..

### వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని

### సుమారు రూ.90లక్షలతో కాజీపేటలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

కాజీపేట, వాయిస్ టుడే: శంకుస్థాపన చేసిన నిర్ణీత కాలవ్యవధిలోనే ప్రారంభోత్సవం కూడా చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాజీపేట లోని అంబేద్కర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలీ అధ్వర్యంలో సుమారు 90 లక్షలతో 61, 62, 63వ డివిజన్లకు సంబంధించిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన 21 నెలల కాలంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలంలో చాలా ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం నుంచి కాపాడుకోగలిగామని అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు సహకారం అందిస్తున్న ప్రజలకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ప్రధాన కాలనీలను అత్యవసర రోడ్లను నిర్మాణం చేపట్టుకొని గత పాలకుల ప్రభుత్వాల చేతుల్లో అభివృద్ధికి నోచుకుని చాలా కాలనీలను కూడా అభివృద్ధి చేసుకున్నమని తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, టీపీసిసి కార్యదర్శి సయ్యద్ రజాలీ, నాయకులు నీరటి సాయిరాజ్, చందన, అజ్గర్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రజిత అశోక్

### 25 ఏళ్ల విద్యాసేవకు గౌరవం

### విద్యారంగంలో విశిష్ట సేవలకు రజిత అశోక్‌కి గుర్తింపు



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 5, (వాయిస్ టుడే ప్రతినిధి): గురుపూజోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన సిలోయం స్కూల్ డైరెక్టర్ రజిత అశోక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం విశేషం. గత 25 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో విద్యాబోధనలో, క్రమశిక్షణలో, వ్యక్తిత్వ వికాసంలో, సాంస్కృతిక విలువల పెంపొందింపులో విశేష కృషి చేశారు. అనేక మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె పాత్ర అమూల్యమని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, మేధావులు, స్నేహితులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి ట్రస్మ ప్రతినిధులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, దస్తరి ఉమామహేశ్వర్, బేరే యాదగిరి, చెప్యాల గోపాల్ రెడ్డి, పైడిపల్లి రమేష్, కొండబత్తిని మల్లేశం, అచ్చ అశోక్, గంప సురేష్ తదితరులు రజిత అశోక్ అభినందించారు.

## ముసాఫిర్ ఖానాను ప్రైవేటీకరణ చేయవద్దు

### ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా



విజయవాడ రూరల్, వాయిస్ టుడే, సెప్టెంబర్ 5: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ వివాహములు చిన్నచిన్న ఫంక్షన్లు చేసుకునే దానికి మధ్యతరగతి పేద ముస్లింలకు అందుబాటులో ఉన్న ముసాఫిర్ ఖానాను ప్రైవేటీకరణ చేయవద్దని ఎన్డీఏ ప్రభుత్వాన్ని అలాగే ఆ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి గారికి ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం ముసాఫిర్ ఖానాను ప్రైవేటీకరణ చేయా లన్న ఆలోచనను ఎన్డీఏ ప్రభుత్వం విరమించుకోవాలని లేదంటే ముస్లిం మైనార్టీల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు వన్ టౌన్ ప్రాంతం మొత్తం ఏ వీధిలో చూసుకున్న ఇంటి ముందు పెళ్లి చేసుకునే అవకాశం లేదని అవకాశం ఉన్న ముసాఫిర్ ఖానాను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి ముస్లిం మైనార్టీలను మోసం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి తగిన గుణపాఠం రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో చెబుతారని పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి పోటీ చేసిన 50 వేల మెజార్టీతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరూ గెలిపిస్తే మీరు మీ ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీ వర్గాలకు అన్యాయం చేస్తారా అని అన్నారు ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం గార్ల దృష్టికి తీసుకువెళ్లి ముసాఫిర్ ఖానా వల్ల మధ్యతరగతి పేద ముస్లింలకు జరుగుతున్న న్యాయాన్ని అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి చేయాలని విజయవాడ నగరానికి సంబంధించిన శాసనసభ్యులు తీసుకువెళ్లాలని ఈ విజయవాడ నగరానికి సంబంధించిన ముగ్గురు శాసనసభ్యులకు ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ తరఫున రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా విజ్ఞప్తి చేశారు. ప్రజల అవకాశం ఇచ్చారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేసి వారి గుండెల్లో ఒక స్థానాన్ని సంపాదించి 2029 లో కూడా అధికారంలోకి వచ్చే విధంగా చేయాలి కానీ మైనార్టీ వర్గాలకు లబ్ధి చేకూర్చే మైనార్టీ వర్గాలకు ఉపయోగపడేటువంటి వాటి మీద ప్రైవేటీకరణ చేసి వారి మనసులను బాధ పెట్టవద్దని ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని కోరారు

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 6 సెప్టెంబరు 2025



## గణేష్ లడ్డూ వేలం పాటలో 1,80,000 వేలు

### కైవసం చేసుకున్న కోతి సంపత్ రెడ్డి దంపతులు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మూడవ గణేష్ నగర్ లో వినాయకుడు నిమజ్జనం కార్యక్రమాలు రంగ రంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బొజ్జ గణపయ్య లడ్డు వేలంపాట నిర్వహించగా హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లక్ష 1,80,000/ వేల రూపాయలు కు వేలం పాటలో గణేష్ ని లడ్డుని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు వార్షికోత్సవలుగా గణేష్ నగర్ లో ఘనంగా గణేశుని ఉత్సవాల నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో ఉత్సవాలు నిర్వహించామని, ప్రతిరోజు సాయంత్రం వేళలో చిన్నపిల్లలకు డాన్స్ బేబీ డాన్స్, ఆటల, పాటల పోటీలు, మహిళలకు కోలాట, భరతనాట్య ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించామని, మూడు వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, నిమజ్జన కార్యక్రమం లో మహిళా మణులు అందరూ ఒకే ఒకే కలర్ రకం చీరల తో కోలాట ప్రదర్శన ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంకలమద్ది అశోక్ రెడ్డి, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, ఏ జి పి సురేష్ నాయక్, సక్రనాయక్, నంద్యాల వెంకట్ రెడ్డి, గంజి శివ,సులువ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు బచ్చలకూరి బాబు,వెంకటనారాయణ, కొండా నాయక్,అనంత రాములు, పాలెపు నాగరాజు నకీరకంటి అంజయ్య, చంద్రావు, వెంకట్ రెడ్డీ, నాగేంద్రబాబు కాలనీవాసులు, పెద్ద ఎత్తున మహిళలు, పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ పట్టణం తిలక్నగర్ 14వ వార్డులో గణపతి ఉత్సవాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణం తిలక్నగర్ 14వ వార్డులో గణపతి ఉత్సవాల్లో భాగంగా వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ మరియు ఇందిరాల వెంకటేష్ కి గణపతి యూత్ కమిటీ తరఫున సన్మానం చేయడం జరిగింది, యోహాన్ మాట్లాడుతూ గణపతి యూత్ కమిటీ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు క్రమం తప్పకుండా 22 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు మరియు ఇతర సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళలు పెద్దలు యువకులు అందరూ కులాలకు మతాలకు అతీతంగా అందరికీ నిదర్శనంగా కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని ముందు రోజుల్లో కూడా అందరికీ ఆదర్శంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని గణపతి యూత్ కమిటీ వారిని అభినందించారు. తదనంతరం గణపతి ఉత్సవాల్లో ఆటల పోటీల్లో గెలిచిన చిన్నారులకు కోల్లపూడి యోహాన్ ఇందిరాల వెంకటేష్ మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా మెమొంటో బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ గణపతి యూత్ కమిటీ వారు మరియు మహిళలు యువకులు, పెద్దలు పాల్గొన్నారుబి



## ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివి

### ప్రైవేట్ టీచర్ల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తా
### టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు యాదవ్
### తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్స్‌కు ఘన సన్మానం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ (టి పి టి ఏ)రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో, స్థానిక ఆఫీసులో ప్రైవేట్ టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన ప్రైవేట్ టీచర్ల సేవలు వెలకట్టలేనివి. సమాజానికి వెలుగునిచ్చే గురువులను గుర్తించి సత్కరించుకోవడం మన బాధ్యత” అని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు టీపిటీఏ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులతో చర్చించి ప్రైవేట్ ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు, ఆర్థిక సహాయం అందేలా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా, విద్యా రంగంలో సుదీర్ఘకాలం సేవలందించిన పలువురు సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తమను గుర్తించి గౌరవించినందుకు టీపీటీఏ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రైవేట్ టీచర్లందరిలో స్ఫూర్తి నింపిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ప్రేరణ లభించిందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, ఈసీ మెంబర్ పింగళి నర్సిరెడ్డి నియోజకవర్గ ఉపాధ్యక్షులు , కృష్ణకుమారి, నాగేంద్రబాబు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కవిత, విజయ్ కుమార్ పిల్లి ఆనంద్, మరియు కమిటీ సభ్యులు సునీత, వెంకటేశ్వర్లు, సింగం నాగమణి,రాకేష్ ,శ్రీనివాస్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన గణేశ్ నిమజ్జనోత్సవాలు

### గణేష్ నిమజ్జనల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్
### కరీంనగర్ పాతబజార్‌లోని నెంబర్ 1 గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్
### గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహించిన పోలీసులను శాలువా కప్పి సన్మానించిన కేంద్ర మంత్రి
### డప్పు వాయిద్యాలు, వినూత్న రీతిలో కార్యక్రమాలతో కొనసాగుతున్న గణేశ్ నిమజ్జన ఉత్సవాలు



కరీంనగర్, సెప్టెంబర్ 05(వాయిస్ టుడే): కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రారంభమయ్యాయి. నగరంలోని పాతబజార్ వద్ద ఏర్పాటు చేసిన నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాతే గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. 1946లో ప్రారంభమైన ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ పాతబజార్ నెంబర్ 1 గణేష్ మండపం వద్దకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తులు వినూత్న రీతిలో బండి సంజయ్ కు స్వాగతం పలికారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహించిన పోలీసులను శాలువా కప్పి సన్మానించారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. మరోవైపు టవర్ సర్కిల్ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చారు. యువకులు చిన్నారులతో టవర్ సర్కిల్ కోలాహలంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు,పాటలతో టవర్ సర్కిల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు ఈరోజు కరీంనగర్ లో నిమజ్జన ఉత్సవాలకు సిద్ధమయ్యారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. గత 79 సంవత్సరాలుగా పాతబజార్ లోని నెంబర్ 1 వినాయకుడికి పూజలు చేసిన తరువాతే మిగిలిన గణేశ్ విగ్రహాలన్నీ టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనోత్సవాలకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. ప్రతి ఇంట్లో, అపార్ట్ మెంట్లలోనూ గణేశ్ విగ్రమాలను ప్రతిష్టించారు. భక్తియుత వాతావరణంలో జై గణేశ్, జై శ్రీరాం, భారతమాతాకీ జై నినాదాల మధ్య ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాలను జరుపుకుందాం. దయచేసి తప్పుడు ప్రచారాలను నమ్మకండి. పోలీసులు, అధికారులకు సహకరించాలని కోరుతున్నా అన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### మల్లికార్జున్ రావు సేవలు ప్రశంసనీయం



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 5 వాయిస్ టుడే ప్రతినిధి: ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని శుక్రవారం పైలాన్ కాలనీలోని గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న కుకుడాల మల్లికార్జునరావుకు స్థానిక సామాజిక కార్యకర్తలు శ్యామ్, కోడఅప్పారావు, సాయి కృష్ణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావిస్తూ , అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే వెలుగును నింపి, హృదయ పూదోటలో పెరిగే కుసుమాలు విద్యార్థులు, జ్ఞానమనే జలాన్ని పోస్తూ విజ్ఞానమనే విరులను విరులెత్తిస్తు, క్రమశిక్షణతో నడిపిస్తూ భావిభారత పౌరులుగా తయారుచేస్తూ,విద్యార్థుల సేవలోనే జీవితం ధన్యం అవుతుంది అని అన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్, సెప్టెంబర్ 05(వాయిస్ టుడే): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్,సలహాదారులు సొల్లు అజయ్ వర్మ ల ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను,వివిధ అభివృద్ధి చర్యలను కేంద్ర హోం శాఖ మంత్రికి వివరించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోలో దేశవ్యాప్తంగా ఉన్న ఫోటో, వీడియో టెక్నాలజీ కంపెనీలు, నూతన పరికరాలు,సాఫ్ట్‌వేర్లు, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు ప్రదర్శించబడతాయని, ఇది తెలంగాణ ఫోటోగ్రాఫర్లకు ఒక గొప్ప అవకాశమని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ,ఫోటోగ్రఫీ రంగం ఆధునిక టెక్నాలజీతో ముందుకు వెళ్తోందని, ఫోటోగ్రాఫర్లకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. అలాగే ఈ ఎక్స్‌పో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు ,జిల్లా కోశాధికారి బొంగోని మధుసూదన్ , జాయింట్ సెక్రెటరీ ఎండి కాజా , నిషానిశంకర్ ,బొల్లం శ్రీకాంత్ ,బైరి శేఖర్, సాగర్, రాజు నరేష్ పాల్గొన్నారు.



## వైభవంగా గణేష్ నిమజ్జనం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 5: బోయినపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. నవరాత్రులు పూర్తి చేసుకొని, గంగమ్మ చెంతకు వెళ్లనున్న గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. బోయినపల్లి మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగగా శుక్రవారం ఆయా గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుల ను అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. మహిళలు చిన్నారులు నృత్యాలు చేస్తూ గననాథుడి గంగమ్మ ఒడికి సాగనంపారు విగ్నేశ్వరుడి దయ అందరిపై ఉండాలని భక్తులు కోరుతున్నారు



## సైబర్ నేరాల నివారణకు అవగాహన అవసరం

### “సరైన అవగాహనే సైబర్ క్రైమ్స్‌కు నివారణ” అనే పోస్టర్‌ను కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ

కరీంనగర్, సెప్టెంబర్ 05(వాయిస్ టుడే): తెలుగు రాష్ట్రాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన “సరైన అవగాహనే సైబర్ క్రైమ్స్ కు నివారణ”. అనే పోస్టర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం సైబర్ సత్యాగ్రహ తెలుగు రాష్ట్రాల కన్వీనర్,యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ “ప్రస్తుత డిజిటల్ యుగంలో చిన్న పొరపాటే పెద్ద నష్టానికి దారితీసే ప్రమాదం ఉంది. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి, ప్రతి పాఠశాలకు చేరాలి” అని అన్నారు. గజ్జెల అశోక్ మాట్లాడుతూ “సైబర్ నేరాల నుండి రక్షణకు లిసామాన్య ప్రజలలో అవగాహనే ప్రధాన ఆయుధం. యువత, మహిళలు, ఉద్యోగస్తులు ఇలా అందరికీ ఇది అవసరం. అందుకే ఈ పోస్టర్ రూపంలో ప్రామాణికమైన సమాచారాన్ని పోతిరెడ్డి మాధవ రెడ్డి, సైబర్ వారియర్ సహకారంతో అందించేందుకు ముందుకువచ్చాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా కార్యదర్శి వేముండ్ల కుమార్, జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల నర్సయ్య,జేరిపోతుల మహేష్,గజ్జెల నవీన్ కుమార్,అజయ్ జేరిపోతుల, వెంకటేష్ జేరిపోతుల, సతీష్ జేరిపోతుల,చందు,సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ద




## కరీంనగర్‌లో సిరి బ్యూటీ అకాడమీ సెమినార్

### బ్యూటీషన్‌గా శిక్షణ పొందిన మహిళలకు అంతర్జాతీయ సర్టిఫికేట్లు

కరీంనగర్, సెప్టెంబర్ 05(వాయిస్ టుడే): కరీంనగర్‌లోని హోటల్ నక్షత్రలో సిరి బ్యూటీ అకాడమీ ఆధ్వర్యంలో సెమినార్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హెచ్ ఎస్. ఏంజెల్ మేకోవర్ ఫౌండర్ హేమా వర్మ హాజరయ్యారు. బ్యూటీషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు రమేష్ జంపాల చేతుల మీదుగా అంతర్జాతీయ సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులు సిరి రెడ్డి, దీప్తి రెడ్డి, సౌజన్య రెడ్డి, హిమాబిందు, సంద్యా రావు, రాధిక, రాజిత, లావణ్య, శ్రీలత, శ్రావంతి, సరిత, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన తల్లి-కొడుకు ద్విచక్రవాహనంపై కరీంనగర్ వైపు వెళ్తుండగా, వెంకట్రావుపల్లి గ్రామ శివారులో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు గాయాలు అయ్యాయి. ఈ సమయంలో డ్యూటీలో భాగంగా అటు వైపు వెళ్తున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్ వారిని గమనించి,తన వాహనాన్ని ఆపి హుటాహుటిన తన వాహనంలో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ చేరుకోవడంతో వారిని అందులో ఎక్కించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించేలా సకాలంలో చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.